స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 59 | శనివారం, 18 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 59 | SATURDAY, JULY 18, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## వైద్యం, విద్యపై ఖర్చు సంక్షేమం కాదు

- రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టుబడి: భట్టి
- 247 మంది ఈఎస్ఐ నర్సింగ్ అధికారులకు నియామక పత్రాలు
- 76 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసిన ప్రజా ప్రభుత్వం
- ఈఎస్ఐ ఆసుపత్రుల ఆధునికీకరణకు భారీ ప్రణాళిక..

2




## ధరణి అక్రమాలపై
# సమగ్ర విచారణ

- ప్రత్యేక బృందం ఏర్పాటు.. బాధ్యులు ఎంతటివారైనా కఠిన చర్యలు.. కేబినెట్ నిర్ణయం
- వర్షాభావంపై పరిశీలనకు బృందాన్ని పంపాలని కేంద్రానికి లేఖ
- తాగు, సాగునీరు, విద్యుత్తు, వ్యవసాయంపై ప్రత్యేక కార్యాచరణ
- ఎల్‌నినో ప్రభావంపై చిన్నారెడ్డి సారథ్యంలో నివేదిక తయారీ
- 20న ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సమావేశాలు
- ఇంజనీరింగ్ పనులన్నింటికీ ఇకపై ఏకీకృత టెండర్ల విధానం
- మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్లకు అవకాశం
- పంచాయతీల నిధులు ట్రెజరీలకు బదులు బ్యాంకుల్లో జమ
- శంషాబాద్ దగ్గర్లో రైల్ హబ్.. 'ముక్తేశ్వర్' పూర్తికి చర్యలు
- ధర్మపురి డిగ్రీ కళాశాలకు 29 పోస్టుల మంజూరు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక విచారణ బృందాన్ని (ఎస్ఈటీ) ఏర్పాటు చేయనుంది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇక ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న దుర్భర పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాసి, ఇక్కడి పరిస్థితుల అధ్యయనానికి కేంద్ర బృందాన్ని పంపాల్సిందిగా కోరాలని నిర్ణయించారు. దీంతోపాటు రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, అనుసరించాల్సిన ప్రణాళిక, ఏకీకృత టెండర్లు, పురపాలికల్లో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం, పంచాయతీల నిధులను బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం వంటి పలు ప్రధాన అంశాలపై మంత్రివర్గం చర్చించి.. నిర్ణయాలు తీసుకుంది. సమావేశం ముగిసిన అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావుతో కలిసి మీడియాకు వివరించారు. 2020 అక్టోబరు 29న ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా అనుమానాస్పద లావాదేవీలన్నింటినీ లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో 10 వేలకు పైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. అందుకే భూముల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, రికార్డుల్లో చేసిన మార్పులు, మిగతా 2లో..




# ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' వరం

## అమల్లోకి 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'

- ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్యం
- పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం
- ఉద్యోగ నేతలకు హెల్త్ కార్డులు అందజేత
- 886 ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం.. 1,816 చికిత్సలకు వర్తింపు..

హైదరాబాద్, జూలై 17 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఫించనుదారులకు నగదు రహిత వైద్యాన్ని అందించే 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' అమలులోకి వచ్చింది. శుక్రవారం సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ డీడ్‌ను ఆవిష్కరించారు. హెల్త్ స్కీం వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, డౌన్‌లోడ్ చేసుకునే డిజిటల్ హెల్త్ కార్డులను విడుదల చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత వ్యవస్థను అందించాలనే ఉద్దేశంతోనే 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'ను తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలై, వాటిని తీర్చలేక సతమతమవుతున్న తీరును ప్రభుత్వం గమనించిందని, ఈ పరిస్థితిని మార్చటానికే నగదు రహిత వైద్య సేవలను ప్రారంభించామన్నారు. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమ, చిత్తశుద్ధికి ఈ పథకమే నిదర్శనమని మిగతా 2లో..

## ప్రత్యామ్నాయ పంటలకు
# రైతుల్ని సిద్ధం చేద్దాం

- పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలను ప్రోత్సహిద్దాం
- ప్రభుత్వమే సేకరిస్తుందన్న భరోసా కల్పిద్దాం
- మంత్రివర్గ భేటీలో సీఎం రేవంత్



హైదరాబాద్, జూలై 17 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా, అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశంగా చర్చించారు. రైతులు వరి నార్లు బతికించుకోవడానికి కొన్ని చోట్ల ఎకరానికి రూ.50 వేల చొప్పున ఖర్చు చేస్తున్నారని, వరుణుడు కరుణించని పక్షంలో ఆ మొత్తం వృధా అయ్యే పరిస్థితి కనిపిస్తోందని పలువురు మంత్రులు సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో రైతుల్ని ప్రత్యామ్నాయ పంటలకు మళ్లించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం వచ్చింది. మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల్ని ప్రత్యామ్నాయ పంటలకు సమాయత్తం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమావేశాల ద్వారా, వీడియోల రూపంలో రైతుల్ని చైతన్య పరచాలని సూచించారు. వాస్తవానికి తెలంగాణ నేల.. వైవిధ్యభరితమైన పంటలకు నిలయమని, వరి, పత్తి విస్తీర్ణం పెరిగాకే పరిస్థితి మారిందన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ముఖ్యంగా ఈ రెండు మిగతా 2లో..

# హైటెక్ హంగులతో రైల్వేస్టేషన్

- హైటెక్‌సిటీ స్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

హైదరాబాద్, జూలై 17 (వార్త వేదిక సూర్య):

'అమృత్ భారత్ స్టేషన్ పథకం'లో భాగంగా కేంద్రం రూ.26 కోట్లతో పునరాభివృద్ధి చేసిన హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ భవనం శుక్రవారం ప్రారంభమైంది. దీంతో పాటు దేశవ్యాప్తంగా పునరాభివృద్ధి చేసిన మరో 74 రైల్వే స్టేషన్లను పంజాబ్‌లోని జలంధర్ రైల్వే స్టేషన్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. హైటెక్‌సిటీ నూతన రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు ఏవీఎన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డీఆర్ఎం గోపాలక్రిష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో హైదరాబాద్ బుల్లెట్ రైల్ హబ్‌గా మారబోతోందన్నారు. గతంలో రైల్వే స్టేషన్ అంటే పాత భవనాలు, కనీస వసతులు లేని ప్రదేశాలుగా భావించేవారమని, కానీ నేడు ఆధునిక ఇంజనీరింగ్ అద్భుతాలుగా, విమానాశ్రయాలను తలపించేలా వాటిని సుందరీకరించామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన బ్రాడ్‌గేజ్



పనులు పూర్తయితే, రైల్వే వ్యవస్థ రూపురేఖలు మారిపోతాయన్నారు. హైదరాబాద్ నుంచి ప్రస్తుతం 5 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని, భవిష్యత్తులో మూడు బుల్లెట్ రైళ్లు, మూడు హైస్పీడ్ రైళ్ల కారిడార్లు రాబోతున్నాయని చెప్పారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. గతంతో పోల్చితే దేశంలో రైల్వే వ్యవస్థ భారీగా రూపాంతరం మిగతా 2లో..




## నగరంలో నేడు, రేపు బార్లు.. బార్లా

- ఫిఫా వరల్డ్ కప్ అభిమానుల కోసం సర్కార్ నిర్ణయం

2 లో..


# నాటి చీకట్ల నుంచి వెలుగులోకి!

- రెండేళ్లలోనే పరిస్థితులను మార్చగలిగాం
- కేంద్రం సహకారంతోనే ఇది సాధ్యమైంది
- అమరావతి, పోలవరానికి ఆర్థిక చేయూత
- మార్చిలో పోలవరం తొలిదశ జాతికి అంకితం
- ప్రజల జీవన ప్రమాణాలే ఏ అభివృద్ధికైనా కీలకం
- అప్పుడే సమాజం సమగ్రంగా ఎదుగుతుంది
- నిర్మల చొరవతో వడ్డీ భారం తగ్గించుకోగలిగాం
- ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలోని మహిళలు ఎదగాలి
- డ్వాక్రా సంఘాలకు సోలార్ పార్కుల బాధ్యత
- పారిశ్రామిక అభివృద్ధికి చిరునామాగా పల్నాడు
- నరసరావుపేట సభలో సీఎం చంద్రబాబు
- 1,03,246 మందికి రూ.3,216 కోట్లు 'రుణ వితరణ'




నరసరావుపేట, (వార్త వేదిక సూర్య):

"రెండేళ్లకు ముందు అంతా చీకటి.. విధ్వంసమే ఉండేది. ఆ పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహాయ సహకారాలతోనే ఇదంతా చేయగలుగుతున్నామని తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో శుక్రవారం జరిగిన భారీ రుణ వితరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను వారి రువురూ పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల మిగతా 2లో..

## ఓటరుగా పేరు లేనంత మాత్రాన పౌరసత్వం
# రద్దయినట్టు కాదు

- పౌరసత్వాన్ని ఈసీ నిర్ధారించలేదు అనుమానంతో పేరు తొలగిస్తే
- కేంద్రానికి ఈసీ లేఖ రాయాలి
- నిర్ణయం వచ్చే దాకా ప్రస్తుత హోదానే సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, జూలై 17: ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో పేర్లు తొలగిస్తుండడంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్టు కాదని వ్యాఖ్యానించింది. పౌరసత్వాన్ని నిర్ధారించే తుది రాజ్యాంగబద్ధ సంస్థ ఎన్నికల సంఘమేమీ కాదని స్పష్టం చేసింది. ఒకవేళ దేశ పౌరుడు కాడేమోనన్న అనుమానంతో ఎవరి పేరునైనా తొలగిస్తే ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ (ఈసీ) తెలియజేయాల్సి ఉంటుందని తెలిపింది. వారి పౌరసత్వ హోదాను నిర్ధారించాల్సిందిగా కోరుతూ కేంద్రానికి దరఖాస్తు చేయడం ఈసీ విధి అని విస్పష్టంగా తెలిపింది. బిహార్ 'సర్'పై ఇచ్చిన తీర్పులో ఇదే విషయాలను తెలిపామని గుర్తు చేసింది. మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 59
శనివారం 18 జులై, 2026

## నగరంలో నేడు, రేపు బార్లు.. బార్లా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికుల కోసం తెలంగాణ ప్రభుత్వం బార్లు బార్లా తెరవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ వీక్షణ కోసం 19‘20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, Tఅ1, Tఅ2 (టూరిజం బార్లు, మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫుట్‌బాల్ ప్రేమికులపేఉ ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్‌ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రత్యామ్నాయ పంటలకు రైతుల్ని సిద్ధం చేద్దాం: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పంటలను మద్దతు ధరకు సివిల్ సప్లయ్స్, సీసీఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు సేకరించడం ప్రారంభించాకే ధర గ్యారెంటీ దొరికి.. వాటి విస్తీర్ణమూ పెరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా పప్పు ధాన్యాలు, నూనెగింజల పంటలనూ ప్రభుత్వం సేకరిస్తుందన్న భరోసా రైతుల్లో కల్పించాలని మంత్రులకు సీఎం సూచించారు. నూనెగింజల పంటల సేకరణకు కేంద్ర ప్రభుత్వమూ సానుకూలంగా ఉందన్నారు. రైతుల్ని ప్రత్యామ్నాయ పంటలకు సమాయత్తం చేయడం ఇబ్బందే అయినా.. వారు నష్టపోకుండా చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత అని అన్నట్లు సమాచారం.

## ఓటరుగా పేరు లేనంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్టు కాదు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బెంగాల్‌లో ‘సర్’ కారణంగా ఓటు హక్కు కోల్పోయిన వారు దాఖలు చేసిన పిటిషన్ల కోసం ఏర్పాటయిన అప్పిలేట్ ట్రిబ్యునళ్ల పనితీరును మెరుగుప రచాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రసేన్ జిత్ బోస్ అనే వ్యక్తి దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనల ధర్మాసనం విచారణ జరిపింది. మరోవైపు పశ్చిమ బెంగాల్ ప్ర భుత్వం ఓటరు జాబితాలో పేరు లేదన్న కా రణంతో సంక్షేమ పథకాలను నిలిపివేసిందని పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ తెలిపారు. దీనిపై జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ స్పందిస్తూ ఈసీ పౌరసత్వాన్ని నిర్ధారించే రాజ్యాంగబద్ధ సంస్థేమీ కాదని చెప్పారు.

# ధరణి అక్రమాలపై సమగ్ర విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల అనుమతులు, భూముల వర్గీకరణ మార్పులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పేర్కొన్నారు. ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు ఈ సమగ్ర విచారణ జరుగుతుందని అన్నారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ‘ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఐఎల్ అండ్ ఎఫ్ఎస్)’ పాత్రతో పాటు పోర్టల్ నిర్వహణ సంస్థ ఎంపిక, టెండర్ ప్రక్రియ, వెండర్‌కు కాంట్రాక్టు కేటాయింపు, పోర్టల్ రూపకల్పన, సిస్టమ్ ఆర్కిటెక్చర్, డేటా భద్రతలో ఉన్న లోపాలపై విచారణ జరపాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. ధరణిలో పోర్టల్ తర్వాత కొన్ని మాడ్యూల్స్‌ను మార్చి రైతులకు ఉపయోగంగా ఉండేలా తమ ప్రభుత్వం భూభారతిని అమల్లోకి తెచ్చిందన్నారు. అయితే ఆనాటి సాఫ్ట్‌వేర్ రూపకల్పన చేసిన పోర్టల్‌లోని లోపాలతో ఇప్పటికీ అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. అందుకే ధరణి వ్యవహారంలో బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో దాదాపు 40 శాతం వర్షపాతం లోటు ఉందన్నారు. తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్తు సరఫరాపై వెంటనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని చెప్పారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నందున... అన్ని శాఖలు ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాల్సిందిగా ఆదేశించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి.. తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని మంత్రివర్గం ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఒక్క నిమిషం కూడా విద్యుత్తు కోత లేకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించిందన్నారు. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తితో పాటు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించాలని నిర్ణయించామన్నారు. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగును నివారించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు క్యాబినెట్ విజ్ఞప్తి చేసిందని చెప్పారు. దీంతోపాటు ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ చిన్నారెడ్డి సారథ్యంలో వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావంపై ప్రత్యేక నివేదికను రూపొందించాల్సిందిగా మంత్రివర్గం సూచించిందని తెలిపారు. అన్ని జిల్లాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులు, వెంటనే చేపట్టాల్సిన చర్యలను తెలుసుకునేందుకు అత్యవసర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ నెల 20న ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు చెప్పే విషయాలను పరిగణనలోకి తీసుకుని, పంటలు వేసుకోవాలంటూ రైతులకు క్యాబినెట్ విజ్ఞప్తి చేసిందన్నారు. ప్రభుత్వం చేపట్టే ఇంజనీరింగ్ పనుల్లో పరిపాలన అనుమతులతో పోలిస్తే.. అంచనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నట్లు క్యాబినెట్ గుర్తించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. అంచనా వ్యయానికి, వాస్తవ వ్యయానికి పొంతన కుదరటం లేదన్నారు. పనులు సకాలంలో పూర్తి కాక, సవరించిన అంచనాలతో పని పూర్తయ్యేవరకు ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరిగిపోతోందని అన్నారు. అందుకే పనుల అప్రైజల్ నుంచి ప్రాజెక్టు ప్రపోజల్, భూసేకరణ, టెండర్లు, బిల్లుల చెల్లింపు వంటి విధివిధానాలన్నింటికీ ఏకీకృత(యూనిఫైడ్) టెండర్ విధానాన్ని రూపొందించాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. ఇంజనీరింగ్ టెండర్ల కోసం విధివిధానాలతో ఉన్న జీవో 94లో అవసరమైన మార్పులు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ జీఓను ఆధారంగా చేసుకుని, ఒక్కో శాఖ, ఒక్కో ఇంజనీరింగ్ విభాగం తమకు అనుకూలంగా జీవోలు ఇచ్చి, టెండర్లను ఆహ్వానిస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ఏకీకృత విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించామని వివరించారు. సీఎస్ ఆధ్వర్యంలో వీటన్నింటి సమగ్ర సమీక్షకు ఉన్నతస్థాయి కమిటీ(హై లెవెల్ కమిటీ)ని ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా బిల్లును తయారు చేసి, అసెంబ్లీలో ఆమోదించుకుని, ప్రత్యేక చట్టం చేస్తామన్నారు.

### కేబినెట్ తీసుకున్న ఇతర నిర్ణయాలు..

రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో ఉన్న ఐదేసి కో-ఆప్షన్ సభ్యుల్లో ఒక పదవిని ట్రాన్స్‌జెండర్లకు కేటాయించాలని నిర్ణయం. ఇందుకోసం తెలంగాణ మునిసిపాలిటీస్ చట్టం-2019ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం.

గ్రామపంచాయతీల నిధుల నిర్వహణకుగాను అందే నిధులను ఇకపై ట్రెజరీల్లో కాకుండా.. సమీపంలో ఉన్న జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో జమ చేసుకునేలా ప్రతిపాదించిన సవరణ బిల్లుకు ఆమోదం.

ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం (చిన్న కాళేశ్వరం)ను పూర్తి చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం. గోదావరి నదిపై కన్నెపల్లి నుంచి 4.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మంథని నియోజకవర్గంలో 45 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు వీలుగా ఈ పథకాన్ని పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయం. ఇప్పటికే పూర్తయిన పనులను అంచనా వేసుకుని, ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన పనులకు ఆమోదం.

హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు ప్రతిపాదించిన మూడు హైస్పీడ్ రైల్ (హెచ్ఎస్ఆర్) కారిడార్ల అలైన్‌మెంట్లు, స్టేషన్ల స్థానాలను ఆర్అండ్‌బీ విభాగం రాష్ట్ర క్యాబినెట్‌కు వివరించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. శంషాబాద్ సమీపంలో రైల్ హబ్‌ను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. హైదరాబాద్-పుణె-ముంబైకి ఒక రూట్, హైదరాబాద్-బెంగుళూరుకు మరో రూట్, హైదరాబాద్-అమరావతి-తిరుపతి-చెన్నై ఇంకో రూట్ బుల్లెట్ రైళ్లకు కేంద్రం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నియోజకవర్గమైన ధర్మపురిలోని డిగ్రీ కాలేజీకి 29 పోస్టులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పొంగులేటి పేర్కొన్నారు.

# ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు. ఉద్యోగులు కుటుంబ సభ్యుల వంటివారేనని, వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని భట్టి గుర్తు చేశారు. సుమారు 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 886 ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే ఉచిత ఇన్‌పేషెంట్ వైద్య సేవలను పొందవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ఆరోగ్య పథకం ప్యాకేజీ రేట్లకు అనుగుణంగా 1816 రకాల వైద్య, శస్త్రచికిత్సలను ఈ పథకం కవర్ చేస్తుందని వివరించారు. ఆరోగ్య పథకం పారదర్శకంగా, సజావుగా సాగేందుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఒక ప్రత్యేక ‘ట్రస్ట్’ ను ఏర్పాటు చేశామన్నారు.

### ఉద్యోగుల విజ్ఞప్తులపై గత పాలకుల నిర్లక్ష్యం

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఆరోగ్య భద్రత కోసం ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం లభించలేదని భట్టి పేర్కొన్నారు. ఉద్యోగులు, ఫించనుదారులకు సంబంధించి గత ప్రభుత్వంలో పేరుకు పోయిన దాదాపు రూ.10 వేల కోట్ల బకాయి బిల్లులను తమ ప్రభుత్వం క్లియర్ చేస్తోందన్నారు. నెలకు రూ.రెండు వేల కోట్ల చొప్పున విడుదల చేస్తున్నామని వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఉద్యోగి రెట్టింపు ఉత్సాహంతో, నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి పిలుపునిచ్చారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని దేశంలో తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తాజాగా ‘ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని’ రూపొందించామని మంత్రి తెలిపారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కామినేని, కాంటినెంటల్, కేర్, స్టార్, బసవతారకం వంటి ప్రము ఖ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో కూడా ప్రభుత్వ ఉద్యోగు లు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు నగదు రహిత వైద్యసేవలు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎంప్లా యీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ట్రస్ట్‌లో ప్రభుత్వం తరఫున 17 మంది, ఉద్యోగుల తరఫున 10 మంది, పెన్షనర్ల తరఫున ముగ్గురు సభ్యులు ఉండటం వల్ల పారదర్శకంగా పథకం అమలవుతుందని వివరించారు. మొత్తం ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 12 వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ఔట్‌పేషెంట్ సేవలు అందుతున్నాయని, త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల ఐకాస చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు, డిప్యూటీ కలెక్టర్ల సంఘం (టీజీటీఏ అనుబంధం) అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి, కార్యదర్శి గౌతంకుమార్, పెన్షనర్ల సంఘాలనేతలు పాల్గొన్నారు.



## హైటెక్ హంగులతో రైల్వేస్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

చెందిందన్నారు. దక్షిణమధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ మాట్లాడుతూ.. హైటెక్‌సిటీ కొత్త స్టేషన్ భవ నాన్ని మెరుగైన వెయిటింగ్ హాళ్లు, సైనేజ్‌లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు వంటి ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి చేశామన్నారు. అనంతరం ‘‘నా నగరంలో అభివృద్ధి చెందిన రైల్వే స్టేషన్ ఎలా ఉంటుంది?’’, ‘‘అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి నేను ఏం చేస్తాను?’’ అనే అంశాలపై నిర్వహించిన చిత్రలేఖన, వ్యా సరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



## వైద్యం, విద్యపై ఖర్చు సంక్షేమం కాదు

- రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టుబడి: భట్టి
- 247 మంది ఈఎస్ఐ నర్సింగ్ అధికారులకు నియామక పత్రాలు
- 76 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసిన ప్రజా ప్రభుత్వం
- ఈఎస్ఐ ఆసుపత్రుల ఆధునికీకరణకు భారీ ప్రణాళిక.. త్వరలో మరిన్ని వైద్య పోస్టుల భర్తీ

హైదరాబాద్, జూలై 17 (వార్తా వేదిక సూర్య):

వైద్యం, విద్య రంగాలపై ప్రభుత్వం చేసే వ్యయం ఉచిత సంక్షేమం కాదని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, మానవ వనరుల బలోపేతానికి చేసే దీర్ఘకాలిక పెట్టుబడిగా చూడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఈఎస్ఐ) శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన 247 మంది నర్సింగ్ అధికారులకు సేవాలాల్ భవన్‌లో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కార్మికుల హక్కులు, కనీస వేతనాల సవరణ నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణను పూర్తి చేసి జీవోలను జారీ చేసినట్లు తెలిపారు. ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా అవసరమైన నిధులు అందించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా రూ.30 కోట్ల విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికులు, వారి కుటుంబాలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న భట్టి, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో డయాలసిస్ యూనిట్లు, సీటీ స్కాన్ కేంద్రాలు, బర్న్స్ వార్డులు, కార్డియాక్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నామని తెలిపారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో 120 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ఆరుగురు డెంటల్ సర్జన్లు, 99 మంది ఫార్మసిస్టులు, 34 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 54 మంది ఏఎన్ఎంలతో పాటు ఇతర పారామెడికల్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రికార్డు స్థాయిలో 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను విస్తరించేందుకు సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్‌లలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. నిమ్స్ విస్తరణతో పాటు రాష్ట్రంలో మొత్తం 44,029 పడకల సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తూ దేశంలోనే అత్యధిక వైద్య మౌలిక సదుపాయాలు కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈఎస్ఐ సేవల ద్వారా దాదాపు 75 లక్షల మంది లబ్ధి పొందుతున్నట్లు వివరించారు. వైద్య విద్య విస్తరణలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న మెడికల్ కళాశాలలకు అదనంగా తొమ్మిది కొత్త మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో యువతకు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా శిక్షణ పొందే అభ్యర్థులకు నెలకు రూ.2,000 స్టైపెండ్‌తో ఉచిత శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు. నియామక పత్రాలు అందుకున్న నర్సింగ్ అధికారులను అభినందించిన ఉప ముఖ్యమంత్రి, నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం కాదని, ఆపదలో ఉన్న వారికి ప్రేమతో సేవలందించే పవిత్రమైన వృత్తి అని కొనియాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్య రంగాలకు అవసరమైన నిధుల కేటాయింపులో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు.

# నాటి చీకట్ల నుంచి వెలుగులోకి!

(మొదటి పేజీ తరువాయి)

వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్టాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్టానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ ‘షెడ్యూలు చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ “పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం. మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్టానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం.” అని సీఎం వివరించారు. “మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయి. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందు కు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. బ్యాంకింగ్ లో నిర్మలా సీతా రామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్ లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6 జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతాం.” అని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేతయనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్ ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (ఆఅఅః) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రావిణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రైసైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో వివరాలు తెలుసుకున్నారు.

### నిర్మల చొరవతో..

నిర్మలా సీతారామన్‌ది క్రియేటివ్ మైండ్ అని, చాలా సున్నితంగా అలోచిస్తారని సీఎం చంద్రబాబు అన్నారు. ‘‘రాష్ట్రం తీసుకున్న అప్పులకు వడ్డీ రేటు ఎక్కువగా ఉండేది. వాటిని 12 నుంచి 13 శాతం నుంచి 8 నుంచి 9 శాతానికి తగ్గించుకున్నాం. దీని వలన ఏడాదికి రూ.1,530 కోట్లు ఆదా అవుతోంది. నిర్మలా సీతారామన్ చొరవ వల్లే ఇది సాధ్యమైంది. బ్యాంకింగ్ వ్యవస్థలో ఆమె సమూల మార్పులు తీసుకొచ్చారు. ఎన్నో సంస్కరణలు తెచ్చారు’’ అని సీఎం కొనియాడారు. కాగా, రాబోయే రోజుల్లో ఆరు జిల్లాల్లో రుణ వితరణ మేళాను నిర్వహించాలని చంద్రబాబు కోరగా, ఆమె అంగీకరించారు. త్వరలోనే మూడు నెలలకు ఒకటి చొప్పున ఆరు జిల్లాల్లో నిర్వహిస్తామని తెలిపారు.

# కాటేడాన్ ఐలా పరిధిలో ప్రజల అవస్థలు




డ్రైనేజీ, దెబ్బతిన్న రోడ్లు, వెలగని వీధిదీపాలతో నరకయాతన

రాజేంద్రనగర్, జులై 17 ( వార్త వేదిక సూర్య ) :

కాటేడాన్ ఐలా పరిధిలోని సిటీజన్ కాంటా ఆవరణలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో పాటు ప్రతి వీధిలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని అస్తవ్యస్తంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలతో నిండిన రహదారులపై నిత్యం ప్రయాణించే కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

డ్రైనేజీ నీరు రోడ్లపై నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లడమే కాకుండా దోమల బెడద పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందన్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రహదారులు పూర్తిగా నీటమునిగి పోతుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా రాత్రి వేళల్లో వీధిదీపాలు వెలగకపోవడంతో ప్రాంతమంతా చీకటిగా ఉంటుంది అన్నారు , మహిళలు కార్మికులు , ఉద్యోగులు భయాందోళనల మధ్య రాకపోకలు సాగించాల్సి వస్తోందని స్థానికులు తెలిపారు. చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం, దెబ్బతిన్న రోడ్లను పునర్నిర్మించడం, వీధిదీపాలను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేశారు.






## బాలానగర్ సీఐగా జి. ప్రశాంత్ బాధ్యతల స్వీకరణ

బాలానగర్ జూలై 17 (వార్త వేదిక సూర్య)

బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా జి. ప్రశాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన టి. నర్సింహా రాజు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జి. ప్రశాంత్‌ను నియమించారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాజీలేని విధంగా పనిచేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తామని చెప్పారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా నూతన సీఐను ఎస్‌ఐలు హాజీ మియా, వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు శేఖర్, ఆనంద్ కుమార్ తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

## సరూర్‌నగర్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయండి

### డివిజన్ యువజన అధ్యక్షుడు అకేం రఘు యాదవ్

రాజేంద్రనగర్, జులై 17 వార్త వేదిక సూర్య ) :



18 జులై 2026 శనివారం ఉదయం 9:30 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని డివిజన్ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు అకేం రఘు యాదవ్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత సబితా ఇంద్రారెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్యంగా యువత భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని అకేం రఘు యాదవ్ కోరారు. యువత ఆకాంక్షలు, రాష్ట్ర అభివృద్ధి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఈ సదస్సు కీలకంగా ఉండనున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అన్యాయం జరిగిన కార్మికుడికి “మే” నెల రావాల్సిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ జూలై 17 (వార్త వేదిక సూర్య)




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని ఓ కంపెనీలో సంజయ్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో నుండి డ్యూటీ మానేయడం జరిగింది.. సంజయ్ కుమార్ కు కంపెనీ యజమాన్యం మే, నెల వేతనం రావాల్సి ఉండక అవి ఇవ్వకపోవడంతో యజమాన్యం అతన్ని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవారూ, అడిగి అడిగి ఇబ్బంది చెందిన సంజయ్ కుమార్ అనే కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన జీడిమెట్ల ఇండస్ట్రీ లో ఉన్న కంపెనీ యజమాన్యం దగ్గరికి వెళ్లి కార్మికుడు సంజయ్ కుమార్ కి రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు సంజయ్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో, సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, మోజెష్, కిరణ్, పాల్గొన్నారు...

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూలై 17(వార్త వేదిక సూర్య)

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. శుక్రవారం తార్నాక డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన పౌరుడు తమ ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనాయకుడు రామేశ్వర్ గౌడ్, కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భూదాన్ భూముల సమస్యను పరిష్కారం చూపమని బండి రమేష్‌ని కలిసిన బాధితులు

కూకట్ పల్లి జూలై 17 (వార్త వేదిక సూర్య)




దశాబ్దాలుగా పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్యకు సహాయం చేసి 800 మంది లబ్దిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గారిని కలిసి అభ్యర్థించారు. ఈ రోజు మూసాపేట ఆంజనేయ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన బాధితులు, పలువురు స్థానిక రాజకీయ నాయకులు ఐడిపియల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని, హైకోర్టు క్లియర్ డైరెషన్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా ఒత్తిళ్లకు లొంగి సమస్యపై దృష్టి పెట్టడం లేదని వాపోయారు.మీరు కల్పించుకొని న్యాయం చేయాలి రమేష్ గారికి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందచేశారు. బాధితుల సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న బండి రమేష్ గారు , వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తక్షణం పరిష్కరించేందుకు చొరవచూపాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి అక్రమాలకు, ఒత్తిడులకు లొంగినా పై అధికారులకు పిర్యాదు చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు,ఖలీమ్ ఖాన్,ఫాల్గుణ రావు, చంద్రావు,వాసు, నారాయణ, ఆంజనేయులు, రఘువీర్, మల్లికార్జున్, వాణి, కనకమ్మ వజ్రం , భూదాన్ ల్యాండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం

### మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకులు మృతి

కూకట్ పల్లి, జూలై 17 (వార్త వేదిక సూర్య)




కూకట్ పల్లి పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన అఖిలేష్ యాదవ్ (24) కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత తన స్నేహితుడు మహ్మద్ యునుస్ (26)తో కలిసి బైక్‌పై జేఎన్‌టీయూ నుంచి కూకట్‌పల్లి వైపు బయలుదేరారు.

ఈ క్రమంలో కూకట్‌పల్లి భాగ్యనగర్ బస్‌స్టాప్ సమీపంలో మెట్రో పిల్లర్ నంబర్--746 వద్ద బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, అఖిలేష్ యాదవ్ ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మహ్మద్ యునుస్‌ను స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో సమీప ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను కూడా మృతి చెందినట్లు నిర్ధారించారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇద్దరు యువకుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కడియం శ్రీహరి

### ఎస్సి కమిటీ హాల్ భవనం తో పాటు గౌడ సంఘం భవనం కు మరో 10 లక్షల రూపాయిలు మరో 20 లక్షల రూపాయల సీసీ రోడ్లకు హామీ

లింగాల ఘనపురం జూలై 17 (వార్త వేదిక సూర్య )



శుక్రవారం రోజున సిరిపురం గ్రామం లో సిసి రోడ్లు మరియు ఇందిరమ్మ ఇండ్లను స్టేషన్ ఘనాపురం మ్ ల్ ఏ కడియం శ్రీహరి ప్రారంభించారు మ్ ల్ ఏ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి నేటి వరకు, గ్రామానికి, 42 లక్షల సిసి రోడ్లు మంజూరు చేశానని, అలాగే మహిళా సంఘం భవనం 10 లక్షల రూపాయలు, గౌడ కమ్యూనిటీ హాల్ కు 10 లక్షల రూపాయలు, 20 ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేశానని, అలాగే తమ్ముడు, సర్పంచ్ సంపత్ అడిగిన, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంతో పాటు, మరొక 20 లక్షల సిసి రోడ్లు, గౌడ సంఘం భవనానికి మరొక్క పది లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు అ వర్కు మొత్తం పూర్తి చేస్తానని అన్నారు , మరొక 20 ఇందిరమ్మ ఇండ్లను రెండో విడతలో మంజూరు చేస్తానని, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు , ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , సర్పంచులు, , జిల్లా నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నార్సింగి పోలీస్ స్టేషన్‌కు కొత్త సీఐగా విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు

రాజేంద్రనగర్, జులై 17 (వార్త వేదిక సూర్య) :

నార్సింగి పోలీస్ స్టేషన్‌కు కొత్త సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ అందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తామని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

## మంద జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువనాయకులు మేకల మహేష్

సికింద్రాబాద్, జూలై 17 (వార్త వేదిక సూర్య):



బౌద్ధనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు మంద జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని యువనాయకులు మేకల మహేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మేకల మహేష్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు మంద జగన్ అని కొనియాడారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి సహాయం అందిస్తూ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. మంద జగన్ ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మేకల మహేష్ తెలిపారు. అలాగే ఆయన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం విజయవంతం కావాలని, ప్రజాసేవలో మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు.

## “ఓటు హక్కును కాపాడుకుందాం.. ఓటర్ల జాబితాను సరిచేసుకుందాం.”

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, జూలై 17(వార్త వేదిక సూర్య)



“ఓటు హక్కును కాపాడుకుందాం.. ఓటర్ల జాబితాను సరిచేసుకుందామని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా తమ కుటుంబ సభ్యుల ఎన్యూమరేషన్ పాత్రలను బిఎల్ఓ రోజాకు అందచేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.

## మూసాపేట డిప్యూటీ కమిషనర్‌కు ఘన సన్మానం..

### సేవలకు ప్రశంసల జల్లు!

### తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం

కూకట్ పల్లి జూలై 17 (వార్త వేదిక సూర్య)



మూసాపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ సేవలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఓసి సంఘం నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణ కై వైద్య శిబిరం ఏర్పాట్లు

### మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం జులై 17 వార్త వేదిక సూర్య



మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజ్ ఓ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,అధ్యక్షతన ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి ఉచిత హోమియో ఆయుర్వేద వైద్య చికిత్సా సేవలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే గ్రామ పంచాయతీ యొక్క ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలకు పేర్కొన్నారు. ప్రజలకు ఆధునిక వైద్యంతో పాటు హోమియోపతి మరియు ఆయుర్వేద వైద్యం కూడా అనేక దీర్ఘకాలిక మరియు సాధారణ వ్యాధులకు సమర్థవంతమైన చికిత్సను అందిస్తుందని తెలిపారు. ఇట్టి హోమియోపతి ఆయుర్వేద మందుల ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లు ఉండవని ప్రజలు నిరభ్యంతరంగా వాడుకోవచ్చని, గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. మరియు ఈ ఉచిత హోమియో మరియు ఆయుర్వేద వైద్య సేవలు ప్రతి శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిరంతరంగా అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. గ్రామ ప్రజలతో పాటు మహేశ్వరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉచితంగా అందిస్తున్న ఈ యొక్క వైద్య సేవలను నిపుణులైన హోమియో మరియు ఆయుర్వేద వైద్యులచే పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులను ఉచితంగా పొందవచ్చని గ్రామస్తులకు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం ప్రతి శుక్రవారం విజయవంతముగా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం వైద్య బృందం గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సుమారు 125 మందికి బీపీ , షుగర్ , మోకాళ్ళ నొప్పులు, తిమ్మిర్లు, స్త్రీల సమస్యలు మరియు పిల్లల సమస్యలు మరియు జ్వరాలతో భాధపడుతున్న వారి సమస్యలు తెలుసుకొని వారికి అవసరమైన ఉచిత హోమియో మరియు ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ , ఉప సర్పంచ్ జొరల రమేశ్ , వైద్య బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 59
శనివారం
18, జులై 2026

# కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమం చేపట్టాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య

మహేశ్వరం జూలై 17 వార్త వేదిక సూర్య

వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈరోజు తుక్కుగూడలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ ఏఐటీయూసీ జిల్లా మహాసభలు ఆగస్టు 2న తుక్కుగూడలో జరగబోతున్న సందర్భంగా ఈ ప్రాంతంలో ఉన్న కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసే భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించాలని ఆయన జిల్లా నాయకత్వానికి సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ, ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు.తెచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి దేశ కార్మిక వర్గం పోరాట సాధించుకున్న హక్కులను కాలరాసే కుట్రలు చేస్తున్న నరేంద్ర మోడీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ ఆగస్టు 2న తుక్కుగూడలో



జరిగే మహాసభలలో వలస కార్మికుల సమస్యల పైన పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ ఆసుపత్రిని ఈ ప్రాంతంలో నిర్మాణం చేయాలని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని అనేక తీర్మానాలు ఆ మహాసభలలో చేయనున్నట్లు పర్వతాలు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి వహించగా ఆహ్వాన సంఘం అధ్యక్షుడు బి.దత్తు నాయక్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మహాసభలో నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని మండలంలోని ప్రజలు కార్మిక వర్గం సహకరించి ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి వడ్ల సత్యనారాయణ సక్రు నాయక్, మద్దిలేటి దేవేందర్ గౌడ్, కే రాజు, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆటో సంఘం నూతన నాయకత్వాన్ని పానుగంటి పర్వతాలు అభినందించే సన్మానం చేశారు.






## భూముల రీ-సర్వే అవగాహన సదస్సు

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు ఉ పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ జూలై 17 ( వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండల పరిధిలోని వర్ధమానిగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భూముల రీ-సర్వే అవగాహన సదస్సులో టీపీసీసీ సభ్యులు ఉ పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎం ఆర్ ఓ ఎం. నరేందర్ మండల గిర్దావర్, ఆర్ ఐ రామాంజనేయులు మండల సర్వేయర్ విజయలక్ష్మి కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసార్ల వెంకటేశ్వర్లు మండల గ్రామ పాలనా అధికారి మొహమ్మద్ హమీద్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ , గ్రామ సర్పంచ్ ప్రణీత మంతు నాయక్ గారు,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ పాల్గొని భూముల రీ-సర్వే ప్రక్రియ, దాని ప్రయోజనాలు, రైతులు మరియు భూ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామస్తులు కటి వెంకన్న, ఇస్లావత్ శ్రీను, ఇస్లావత్ శ్రీకాంత్, కటి విరయ్య, ఎస్. సైదులు, కేతావత్ శంకర్, ఇస్లావత్ రాములు, మూడవత్ మంతు, ఇస్లావత్ లక్ష్మ, మూడవత్ రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నిమ్మల నాగలక్ష్మి మృతి బాధాకరం

### -- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 17 (వార్త వేదిక సూర్య ):-



పీఏ పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిమ్మల నాగలక్ష్మి మృతి పట్ల దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన నాగలక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

గట్టుప్పల జులై17.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల్ మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాములు ఆయా గ్రామ సర్పంచ్ లతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.మండలం లోని గట్టుప్పల వెల్మకన్నే అంతంపేట సోమరాజగూడ నామపురం గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు శుక్రవారం కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ పథకలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరమల్ల శ్రీశేలం, సర్పంచ్ లు నామని జగన్నాథం, రావుల రమేష్,చందా శ్రీలత వెంకటేశం, బిమానవల్లి రామయ్య, సింగిల్ విండో చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు,ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రహదారి బాగుచేయండి



### కేఎల్ఆర్ కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నేతలు

మహేశ్వరం జులై 17 వార్త వేదిక సూర్య

నాదర్ గుల్, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో అనేక ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీలు, టాటా కంపెనీలు ఉండటంతో నిత్యం నాదర్ గుల్ -- బడంగ్ పేట ప్రధాన రహదారి రద్దీగా మారింది. కొద్ది నెలలుగా రోడ్డును సగం సగం వేసి వదిలేయటంతో వాహన ప్రమాదాలు పెరిగి యువకులు ప్రాణాలు కోల్పోవటం... యాక్సిడెంట్స్ అవుతున్నాయని నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. ఈ విషయంపై తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ని కలిసి వినతి పత్రం అందజేశారు. వీలైనంత త్వరగా రోడ్డు బాగుచేయాలని కోరారు. వెంటనే స్పందించిన కేఎల్ఆర్ .. జోనల్ కమిషనర్ సహా సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యుత్ స్తంభాలను తొలగించిన వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులను మొదలు పెడతామని తెలిపారు. నిత్యం రద్దీగా మారిన ఆదిభట్ల- నాదర్ గుల్ -- బడంగ్ పేట రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టేందుకు కావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు చెప్పారు. అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి త్వరగా రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ నాయకులు సహా స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి

### కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందించిన నాయకులు

మహేశ్వరం జులై 17 వార్త వేదిక సూర్య

జిహెచ్ఎంసి లో విలీనమైన శివారు మున్సిపాలిటీల్లోని కాలనీలు, పల్లెల సమస్యలను తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం సిద్దంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ ఆర్ తో డాక్టర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి సురేష్ రెడ్డి భేటీ అయ్యారు. సరూర్ నగర్, డాక్టర్ కాలనీ డివిజన్లలో డ్రైనేజీ, సీసీ కెమెరాలు, తాగునీటి సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు చేయించాలని కోరారు. భగత్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ సహా పలువురు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చేలా చూడాలని కిచ్చెన్నగారికి విజ్ఞప్తి చేశారు.మీర్ పేట, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్ కాలనీల్లో సీసీ రోడ్లు లేక కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి. కేఎల్ఆర్ దృష్టికి తెచ్చారు. అల్మాస్ గూడ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై పలు కాలనీ అధ్యక్షులు, కమిటీ



సభ్యులతో కలిసి హస్తం పార్టీ నేత నవారు మల్లారెడ్డి... కిచ్చెన్నగారిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా... కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలను గత పాలకులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న కాలనీల్లోని సమస్యలు తీర్చేందుకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించాలని లక్ష్మారెడ్డి కోరారు. ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి సమస్యలు లేని కాలనీలుగా తీర్చేందుకు కృషి చేస్తానని కేఎల్ఆర్, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమానికి కొత్త దిశ

### రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటాలకు కార్యాచరణ ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి విజ్జు కృష్ణన్

నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలకు చాటిచెప్పే లక్ష్యంతో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36 వ జాతీయ మహాసభలను నవంబర్ 18 నుంచి 21 వరకు నల్గొండలో నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తెలిపారు. రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు ఈ మహాసభలు కార్యాచరణ రూపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. నల్గొండ నగరంలోని ఏచూరి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన 36 వ అఖిల భారత కిసాన్ సభ మహాసభల సన్నాహక సమావేశంలో విజ్జు కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ సుదర్శన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విజ్జు కృష్ణ మాట్లాడుతూ, 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ దేశంలో 90 ఏళ్లుగా రైతాంగ హక్కుల కోసం పోరాడుతోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు పలాసా (1940), విజయవాడ (1944), ఖమ్మం, గుంటూరు (2010)లో నాలుగు జాతీయ మహాసభలు జరిగాయని, ప్రతి మహాసభ రైతాంగ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని చెప్పారు. పలాసా, విజయవాడ మహాసభలు బ్రిటిష్ పాలన, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా




సాగిన రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేశాయని, ఖమ్మం మహాసభ ఆర్థిక సరళీకరణ విధానాల ప్రభావంపై దేశవ్యాప్తంగా చర్చకు నాంది పలికిందని వివరించారు. గుంటూరు మహాసభలో "ఆత్మహత్య కాదు... కలిసి పోరాడుదాం" అనే నినాదంతో రైతు ఆత్మహత్యలకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించామని గుర్తు చేశారు.

నవంబర్‌లో నల్గొండలో జరిగే 36 వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు రైతాంగ ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని, రైతులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఈ మహాసభలను విజయవంతం చేయాలని విజ్జు కృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, సారంపల్లి మల్లారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మల వీరారెడ్డి, ఎండి జహంగీర్, కందాల ప్రమీల, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, బొంతల చంద్రారెడ్డి, నున్న నాగేశ్వరరావు, అరిబండి ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగరాజు శోభన్, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## సరూర్‌నగర్ వేదికగా కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ ఘాటు ప్రశ్నలు..

### - యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలిరావాలని డివిజన్ అధ్యక్షులు ఎస్, వెంకటేష్ పిలుపు

రాజేంద్రనగర్, జులై 17 ( వార్త వేదిక సూర్య ) :

సరూర్‌నగర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన "యూత్ డిక్లరేషన్" హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ప్రశ్నలు సంధించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి. కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు తెలంగాణ యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. 2023 మే 8న సరూర్‌నగర్ స్టేడియంలో ప్రియాంక గాంధీ ప్రకటించిన 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నెలకు ?4,000 నిరుద్యోగ భృతి, ప్రతి జిల్లాలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, ఉన్నత విద్యకు వడ్డీ లేని రుణాలు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్ల పంపిణీ వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో యువతను ఆకర్షించేందుకు ఇచ్చిన ఈ హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం ప్రజలను మోసం చేసినట్టేనని మండిపడ్డారు.తెలంగాణ యువత ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించిన ఆయన, హామీల అమలు స్థితిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుండా మౌనం పాటించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. జూలై 18న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టి. రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే లి"యువ సంగ్రామ సదస్సు"లిలో తెలంగాణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఎస్. వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నోముల రాము యాదవ్, కొంపల్లి జగదీష్, గంజి రాజు, సామ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూలై 17 (వార్తా వేదిక సూర్య ):-




చింతపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని, ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ శ్రీమతి రహేనా బేగం -- సిద్ధిక్ బాబా దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక ఆత్మగౌరవ చిహ్నమని, ఆ గౌరవాన్ని పేదలకు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో కుటుంబాలు సొంతింటి కోసం ఎదురు చూసినా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారి కలలు నిజమవుతున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహకారంతో నాణ్యమైన ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పీఏ పల్లి, గుడిపల్లి మండలాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలి

### --దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 17 ( వార్తా వేదిక సూర్య ):-




పీఏ పల్లి, గుడిపల్లి మండలాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పీఏ పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మండలాలైన పీఏ పల్లి, గుడిపల్లిలో విద్యుత్ కోతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు వరి నాట్లు వేస్తున్న కీలక సమయంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు. అలాగే తాగునీటి అవసరాలు కూడా దెబ్బతింటున్నాయని అన్నారు. రైతుల సాగు, ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆయన కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో ఉమ్మడి మండలాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు




## గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం

నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )

కల్లు గీత వృత్తిలో ప్రమాదాల నివారణ వన రక్షణ, ఉపాధి, సంక్షేమం, ఆధునీకరణకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి 2026 ఆగస్టు రెండు నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండ వెంకన్న, చౌగాని సీతారాములు అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని వృత్తిదారుల కార్యాలయంలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు రెండు నుండి బయలుదేరిన బస్సు యాత్ర ఆరవ తారీఖున నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ జిల్లాలో కార్మికులు దాదాపు 20,25 వేల కల్లుగీత కార్మికులు కల్లు గీతా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకవచ్చి మాదాలను నివారించాలని వృత్తిలో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు మనకు ఇచ్చిన హామీలు పెన్షన్ 4000 రూపాయలు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు చెట్ల పెంపకానికి భూమి తదితర డిమాండ్లను పరిష్కారం చేయుటకై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన అన్నారు. మనకోసం పోరాడి అమరులైన కామ్రేడ్ ధర్మ బిక్షం, తోట్ల మల్సూరు, బైరు మల్లయ్య, వర్ధల్లి బుచ్చి రాములు, వేముల నాగయ్య, బాధిని చెన్నయ్య,జినుకుంట్ల లింగయ్య, బొమ్మగాని జానయ్య, కొండ నాగులు, కొండ రాములమ్ లాంటి ఎందరో త్యాగమూర్తులను యాది చేసుకుంటూ ఈ యాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పామన గుండ్ల అచ్చాలు, జిల్లా సహాయ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఉప్పల గోపాల్, జెర్రిపోతుల ధనంజయ, గంజి మురళీధర్, కంఠ మహేశ్వర్, సూరి గల యాదయ్య,బూరుగు కృష్ణవేణి, చాపల మారయ్య, మల్ల మహేష్, రామకృష్ణ, ఈరటి వెంకన్న, యాదగిరి, బల్లెం స్వామి, నరసింహ, భూపాల్, లక్ష్మయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

### నలగొండ టీజేఏసీ డిమాండ్

నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు- గౌరవం- సంక్షేమ పై శుక్రవారం హైదరాబాదులో జరిగిన సమావేశం లో పాల్గొనడం జరిగిందని నల్లగొండ టీజేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.వెంకటేశ్వర్లు, గోలి అమరేందర్ రెడ్డి, ఏడు దొడ్ల వెంకటరామిరెడ్డి, జి మోహన్ రావు, పన్నాల గోపాల్ రెడ్డి, చిన్ని, రమేష్, తోట నరసింహా చారి, సైదులు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. విజ్ఞాపన పత్రం అందజేశారు.

## డిగ్రీ ప్రవేశాలకు మరో సువర్ణావకాశం

### దోస్త్ స్పెషల్ ఫేజ్ నోటిఫికేషన్ విడుదల...

### - ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య..

మహబూబ్ నగర్ బ్యూరో,జూలై 17 (వార్త వేదిక సూర్య ):



డిగ్రీ కళాశాలల్లో ప్రవేశం పొందాలనుకునే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు మరో సువర్ణావకాశం లభించిందని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), జడ్చర్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య తెలిపారు.

దోస్త్ స్పెషల్ ఫేజ్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో విద్యార్థులు జూలై 20 నుంచి 26 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే జూలై 20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జూలై 30న సీట్ల కేటాయింపు (సీట్ అలాట్‌మెంట్) నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

విద్యార్థులు తమ ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఈ విద్యా సంవత్సరంలో కళాశాలలో ఉపాధి ఆధారిత (ఏఈ డీపీ ) కోర్సులను కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బీకాం విభాగంలో రిటైల్ ఆపరేషన్, బీఎస్సీలో ఫార్మాస్యూటికల్ మాన్యుఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ, హార్టికల్చర్ అండ్ ల్యాండ్‌స్కేపింగ్ వంటి ఉద్యోగావకాశాలకు అనుకూలమైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సౌకర్యాలు, ఉపాధి ఆధారిత కోర్సులు, మెరుగైన కెరీర్ అవకాశాలు తమ కళాశాల ప్రత్యేకతలని పేర్కొంటూ, విద్యార్థులు దోస్త్ వెబ్ ఆప్షన్లలో డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య, దోస్త్ కన్వీనర్ రాఘవేంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్ చోరీ ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి జులై 16 ( వార్తా వేదిక సూర్య ) :



చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తు తెలియని దుండగులు కాపర్ వైర్‌ను చోరీ చేసిన ఘటనను బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గజ్జల ఈదన్న, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ. సోమేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు, శ్రీధర్ రెడ్డి, చిన్నమారూర్ సర్పంచ్ మద్దూరి శంకర్ చెల్లెపాడు సర్పంచ్ పెద్దా నరసింహా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను కూడా సందర్శించి పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి కాపర్ వైర్ చోరీలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )



విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు, వారు ఆరోగ్యంగా ఉండేలా వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా,శాలిగౌరారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో సివిల్ పనులు జరుగుతుండగా అన్నింటి పై ఆరా తీశారు. నీటి సంపు ,సెప్టిక్ ట్యాంకు, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలు, చెత్త కుప్పలు, కంకర సిమెంట్,ఇసుక ,కర్రలు ఇనుప చువ్వలు ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే డోజర్ ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా చేయించాలని, ఎక్కడపడితే అక్కడ సిమెంటు , కర్రలు వంటివి వేయకూడదని,చెత్త చెదారం వల్ల పాములు ,తెల్ల వంటివి పాఠశాలలో సంచరించకుండా చూడాలని, బాత్రూముల తో పాటు అన్ని శుభ్రంగా ఉంచాలని, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ప్రవల్లికను, ఎంపీడీవో రజితను, గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం సరిగాలేదని, ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు .తక్షణమే గ్రామంలోని అన్ని మురికి కాలువలను శుభ్రం చేయించడమే కాకుండా, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని ,పారిశుధ్య లోపం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠశాల యూనిఫామ్ కొలతలు సరిగా లేనందువల్ల ఎక్కువ మంది విద్యార్థినిలు వాటిని ధరించడం లేదని తెలుసుకొని తక్షణమే ఏపీఎం ను అక్కడికి పిలిపించి యూనిఫాం సరఫరా చేసిన టైలర్ ను పాఠశాలలోనే రెండు, మూడు రోజులు ఉంచి విద్యార్థినిల కొలతలు తీసుకొని అక్కడికక్కడే యూనిఫామ్ కుట్టించి ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థులు కంప్యూటర్లను ఉపయోగిస్తున్నది లేనిది కంప్యూటర్ల ద్వారా విద్య అందిస్తున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. టెక్స్ట్ బుక్కులు, నోటుబుక్కులు వచ్చాయా? అని విద్యార్థినిలను ప్రశ్నించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వద్దిపాముల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కాగా ఇక్కడ విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడుతూ యూనిఫామ్, భోజనం, నోట్ బుక్కులు, పుస్తకాలు, కిట్స్ గురించి అడిగారు. ఎలాంటి సబ్జెక్టులు నేర్చుకున్నారని? బాగా చదువుకోవాలని తెలిపారు. కాగా విద్యార్థులు అన్నం వృథా చేస్తుండగా వారికి అన్నం విలువ తెలిసే విధంగా చూడాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపిడిఓ రజిత, తదితరులు ఉన్నారు.

## పోలీస్ నిఘా వ్యవస్థ మరింత పటిష్టం




నైట్ బీట్ పోలీస్ సిబ్బందికి రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఎల్ఈడీ బ్యాటన్స్, ఫైబర్ లాఠీలు అందజేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ జూలై 17 వార్త వేదిక సూర్య

ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో రాత్రి వేళల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర సహాయం అందించే నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా పోలీసు శాఖ మరో కీలక చర్య చేపట్టింది. నైట్ బీట్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అవసరమైన రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఎల్ఈడీ బ్యాటన్స్, ఫైబర్ లాఠీలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాత్రి వేళల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో నైట్ బీట్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, చీకటి వీధులు, నిర్మానుష ప్రాంతాలు, కాలనీలు, ప్రధాన కూడళ్లు, జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై నిరంతరం అప్రమత్తంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు

విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది భద్రత కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎస్పీ, రాత్రి సమయంలో వాహనదారులకు పోలీసులు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ జాకెట్లు ఉపయోగపడతాయని, దీంతో రోడ్డు ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో పాటు విధుల నిర్వహణ మరింత సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఎల్ఈడీ బ్యాటన్స్ ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో హెచ్చరిక సంకేతాలు ఇవ్వడంలో ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఫైబర్ లాఠీలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆత్మరక్షణకు, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు

ప్రతి నైట్ బీట్ అధికారి తన పరిధిలోని కాలనీలు, గ్రామాలు, వ్యాపార సముదాయాలు, ఏటీఎంలు, బ్యాంకులు, బంగారు ఆభరణాల దుకాణాలు, ఒంటరి ఇళ్లు వంటి సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే తనిఖీలు చేపట్టి, అవసరమైతే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు

దొంగతనాలు, చైన్ స్నాచింగ్, వాహనాల చోరీలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలను ముందుగానే అరికట్టేలా గస్తీని మరింత పటిష్టం చేయాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం అవసరమైన వారికి వెంటనే స్పందించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు

పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి భద్రత, విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ, ఆధునిక సాంకేతిక పరికరాలు, భద్రతా సామగ్రిని అందుబాటులోకి తీసుకువచ్చి పోలీసింగ్‌ను మరింత ఆధునికీకరిస్తామని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడంలో నైట్ బీట్ వ్యవస్థ అత్యంత కీలకమని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా విధులు నిర్వహించాలని అన్నారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లండన్‌లో ఎన్ఆర్ఐ బీసీ సెల్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )

ఫీజుల బకాయిల స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను వెంటనే విరమించుకోవాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల రూ.8 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని, జి.ఓ నెం. 9 ను వెంటనే రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఉద్యమ నాయకులు ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా ఎన్ఆర్ఐ బీసీ సెల్ యూకే ఆధ్వర్యంలో లండన్‌లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బీసీ సెల్ అధ్యక్షులు దూదిగామ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో వేలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిల స్కీమును నిర్వీర్యం చేసే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకొచ్చిన జి.ఓ నెం. 9 ను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. విద్య హక్కును పరిరక్షించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల సాధన కోసం శ్రీ ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు పూర్తి మద్దతు తెలుపుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఆర్ఐ బీసీ సెల్ యూకే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తౌటం, వేణు కలకోట, రవి ప్రదీప్ పులుసు, సునీల్ కొక్కొండ, హరి గౌడ్ నవపేట్, అనిల్ దసరం, సురేందర్ యాదవ్, ఆదిత్య నాగిళ్ల, సాయి నవీన్ సాకేతపురం, కాస క్రాంతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.



## కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో,

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17(వార్త వేదిక సూర్య):

నవాబుపేట మండలంలోని గురుకుంట గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న కమ్యూనిటీ ప్లాంటేషన్ పిట్టింగ్ పనులను ఎంపీడీఓ, ఎంపీవో, ఏపీవోలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నిమగ్నమైన కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, పనుల పురోగతి, రాబోయే ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించారు. అలాగే కార్మికుల వేతనాల పెంపు, టీఏ (టెక్నికల్ అసిస్టెంట్ ), ఎఫ్ఏ (ఫీల్డ్ అసిస్టెంట్ )ల విధులు, పనుల నిర్వహణ, ప్రభుత్వ మార్గదర్శకాల గురించి వివరించారు.

ఉపాధి హామీ పథకం పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## ఆకలి ముందు అన్నీ సమానం..

### ఒకరికి ఒకరు టిఫిన్ పంచుకున్న ఇద్దరు నిరాశ్రయులు

వనపర్తి జులై 17 ( వార్తా వేదిక సూర్య ) :

పెబ్బేరు బస్టాండ్‌లో బస్సులు బయటకు వెళ్లే ప్రదేశంలో హృదయాన్ని కదిలించే దృశ్యం శుక్రవారం కనిపించింది. మతిస్థితి సరిగా లేని ఇద్దరు నిరాశ్రయులు తమ వద్ద ఉన్న కొద్దిపాటి టిఫిన్‌ను ఒకరితో ఒకరు పంచుకొని తింటూ కనిపించారు.

తమకు తాము జీవనం సాగించడం కూడా కష్టమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ, ఆకలిని కలిసి తీర్చుకోవాలనే భావన అక్కడున్న వారిని ఆలోచింపజేసింది. సమాజంలో ఎంతో మంది ఆహారాన్ని వృథా చేస్తుంటే, వీరు మాత్రం ఉన్న కొద్దిపాటి ఆహారాన్ని పంచుకొని తినడం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు చలించిపోయారు. పెబ్బేరు బస్టాండ్ పరిసరాల్లో ఇలాంటి నిరాశ్రయులు, మతిస్థితి సరిగా లేని వ్యక్తులు చాలామంది తిరుగుతున్నారని, వారికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు లేదా దాతలు ఆహారం, వైద్యం, ఆశ్రయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

“ఆకలి ముందు స్థాయి, స్థానం, పరిస్థితి అన్నీ సమానమే... పంచుకోవాలనే మనసే నిజమైన మానవత్వం” అని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.

## దోస్తు ద్వారా డిగ్రీ ప్రథమ సంవత్సరములో చేరుటకు మరొక సువర్ణ అవకాశం

నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )



దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు విద్యార్థిని, విద్యార్థులకు స్పెషల్ విడత ద్వారా చేరుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజారామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ స్పెషల్ విడత ద్వారా, ఇంతవరకు దోస్తు అడ్మిషన్లలో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, మరియు గత మూడు విడతలలో అప్లై చేయని వారు, గతంలో నచ్చని కళాశాలలో చేరి ఇప్పుడు కొత్తగా వేరే కళాశాలకు మారాలనుకునేవారు, మరియు కొత్తగా ఇప్పుడు దరఖాస్తు చేసుకునే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ దోస్తు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజారామ్ మాట్లాడుతూ, ఈ స్పెషల్ విడత ద్వారా ఇంతవరకు దోస్త్ అడ్మిషన్లలో రిజిస్ట్రేషన్ చేసుకుని వారు జూలై 20 తేదీ నుండి జూలై 26వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చును. రిజిస్ట్రేషన్ ఫీజు: 400/- అలాగే, వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవడానికి జూలై 20 నుండి జూలై 27 వరకు అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పెషల్ ఫేసులో సీట్ పొందిన విద్యార్థులకు సీటు అలాట్మెంట్ తేదీ : 30 జూలై 2026 న ప్రచురించబడుతుంది. స్పెషల్ ఫేసులో సీట్ వచ్చిన విద్యార్థి ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకొనుటకు జూలై 30 తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ 2026 ఉన్నదని, అలాగే, ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకున్న విద్యార్థిని కళాశాలలో ఒరిజినల్ టి.సి, ఇతర పత్రాలు దాఖలు చేయుటకు జులై 31 వ తేదీ నుండి ఆగస్టు 1 వ తేదీ 2026 లోపు చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు . కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. ఇంతవరకు డిగ్రీలో సీటు లభించని విద్యార్థులకు మరియు కళాశాల మారాలనుకునే వారికి కూడా ఇది ఒక సువర్ణ అవకాశం గా భావించి, ఉపయోగించుకోగలరని తెలియజేశారు.

## నల్గొండకు వెంటనే పూర్తి స్థాయి మున్సిపల్ కమిషనర్‌ను నియమించాలి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్

నల్లగొండ బ్యూరో, జులై 17 (వార్తా వేదిక సూర్య )



గత మున్సిపల్ కమిషనర్ పదవీ విరమణ చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు నల్గొండ మున్సిపాలిటీకి పూర్తి స్థాయి మున్సిపల్ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించకపోవడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగా మున్సిపల్ పరిపాలనలో తీవ్ర జాప్యం ఏర్పడి, ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నల్గొండ పట్టణంలో తాగునీటి సరఫరా సమస్య, పారిశుధ్య నిర్వహణలో లోపాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ, అలాగే జనన, మరణ ధ్రువపత్రాలు ఇతర మున్సిపల్ సేవలకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో ఉండడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

ప్రజలకు తక్షణ సేవలు అందించాల్సిన మున్సిపల్ వ్యవస్థ అధికారి లేకపోవడంతో నిర్వీర్యమైందని, దీనివల్ల ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

అందువల్ల నల్గొండ పట్టణానికి వెంటనే పూర్తి స్థాయి మున్సిపల్ కమిషనర్‌ను నియమించి, తాగునీటి సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న ప్రజా సేవలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. నల్గొండ ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే గుర్తించి, సమర్థవంతమైన అధికారిని నియమించడం ద్వారా మున్సిపల్ పరిపాలనను గాడిలో పెట్టాలని ఆయన కోరారు.

## మద్యం మత్తులో ఆటో నడిపిన డ్రైవర్‌కు 3 రోజుల జైలు శిక్ష...

### డ్రంక్ అండ్ డ్రైవ్‌పై రాజీ లేదు -- ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక...

మహబూబ్ నగర్ బ్యూరో,జులై 17 (వార్త వేదిక సూర్య ):



జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి మరియు సిబ్బంది నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి ఆటో నడుపుతున్న ఓ డ్రైవర్‌ను పోలీసులు గుర్తించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.

అనంతరం నిందితుడిని శుక్రవారం సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆర్.శశిధర్ న్యాయస్థానంలో హాజరుపరచగా, విచారణ అనంతరం న్యాయస్థానం అతనికి 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్రయాణికులను తరలించే ఆటోలు, క్యాబ్‌లు, బస్సులు వంటి ప్యాసింజర్ వాహనాలను మద్యం మత్తులో నడపడం అత్యంత నిర్లక్ష్యపూరితమైన, తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 59
శనివారం
18, జూలై 2026



## మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ వర్ధంతి సందర్భంగా నివాళులు..

### నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ....

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 17 (వార్తా వేదిక సూర్య):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని మహేంద్రనాథ్ గ్రామాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు జల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మహానేత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, ఓ నిరుపేద కుటుంబానికి తన స్వంత ఖర్చులతో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, పెద్దకొత్తపల్లి మండలంలోని జొన్నలబొగుడ గ్రామంలో జన్మించిన మహేంద్రనాథ్ చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంచుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. న్యాయవాదిగా, ప్రజానాయకుడిగా విశేష సేవలందించిన ఆయన, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తూ బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. పేద విద్యార్థుల కోసం విద్యాసంస్థలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయడంలో మహేంద్రనాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ జల్లి అరుణ తో పాటు సంస్థ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎక్సైజ్ ఎస్పీగా లింగాచారి బాధ్యతలు

వనపర్తి జులై 17( వార్తా వేదిక సూర్య ) :



వనపర్తి జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్గా ఎం.లింగాచారి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సునీతరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం తయారీ, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు ఎక్సైజ్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.

## మూడు మండలాలకు కన్వెన్షన్

కొల్లాపూర్ జులై 17 ( వార్తా వేదిక సూర్య ) :
కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి, వీపనగండ్ల, పానగల్ మండల కేంద్రాల్లో కన్వెన్షన్ సెంటర్ల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. ఒక్కో సెంటర్కు రూ.2 కోట్ల చొప్పున మంత్రి జూపల్లి కృష్ణారావు మంజూరు చేయించినట్లు జిల్లా అధికారి నరసింహ తెలిపారు. వివాహాలు, సమావేశాలు, సదస్సుల నిర్వహణకు ప్రజలకు ఈ సెంటర్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు

## జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వగృహంలో జన్మదిన వేడుక

మహబూబ్ నగర్ జులై 17 ( వార్తా వేదిక సూర్య ) :



జడ్చర్ల పట్టణంలో 7వ వార్డు,పోలేపల్లి శివకుమార్ కుమార్తె హాసిని పుట్టినరోజు సందర్భంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వగృహంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాసినికి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,ఆమె మంచి ఆయురారోగ్యాలతో,ఉన్నత భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం పోలేపల్లి శివకుమార్ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. బి పర్శవేది,శివకుమార్,పవన్ ,అనిల్ శ్యామ్,బాలు,శ్రీకాంత్ మల్లేష్ రమేష్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి

### - సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య

రామన్నపేట, జూలై 17( వార్తా వేదిక సూర్య )
విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సుకి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ఏజిపి సుక్క శ్రావణ్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తప్పని సరిగా విద్యాహక్కు చట్టం, బాల కార్మిక చట్టాలు, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, మన చుట్టుపక్కల మన దృష్టికి వచ్చే బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, తదితర విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. ప్రతి పాఠశాలలో చట్టాలకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని అందులో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు.

# కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే వారికి ప్రోత్సాహక బహుమతులు

### డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో జులై 17:(వార్త వేదిక సూర్య )
పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రజలు స్వచ్ఛందంగా అవలంబించాలని జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఉపాధికారి (డిప్యూటీ డీఎంహెచ్ఓ) డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 11 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న కుటుంబం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్నారు. “ఒకరు ముద్దు -- ఇద్దరు హద్దు” అనే భావనతో కుటుంబ నియంత్రణను పాటించడంతో పాటు, గర్భధారణల మధ్య సరైన వ్యవధి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబ ఆర్థిక స్థితి కూడా బలోపేతం అవుతుందని



వివరించారు. ప్రజల్లో కుటుంబ నియంత్రణపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్వార్థ రాజకీయాలు మానుకోవాలి



ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్..

మహబూబ్‌నగర్ బ్యూరో , జూలై 17(వార్త వేదిక సూర్య ):
ఆటో డ్రైవర్లను అడ్డం పెట్టుకుని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్వార్థ రాజకీయాలు చేయడం మానుకోవాలని ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ విమర్శించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిన్న ఆర్టీసీ బస్టాండ్ వద్ద మాజీ మంత్రి చేసిన హడావుడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో ఆటో కార్మికుల సమస్యలను ఏనాడూ పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ఆరోపించారు. ఆర్టీసీ బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఆటోలను నిలిపే అంశంపై ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డిప్యూటీ మేయర్ ఎం. సురేందర్ రెడ్డి ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించారని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా కూడా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అయితే కొంతమంది బీఆర్ఎస్ అనుకూల ఆటో డ్రైవర్లను వెంటబెట్టుకుని మాజీ మంత్రి తానే సమస్యను పరిష్కరించినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని రాములు యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరలో ఆటో కార్మికులకు శుభవార్త అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఖాదర్, నాగరాజు, మనోహర్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ విద్యుత్ అభివృద్ధిపై టీజీఎస్ పిడీసీల్ అధికారులతో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భేటీ..

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 17 (వార్త వేదిక సూర్య ):
దేవరకద్ర నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి టీజీఎస్ పిడీసీల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఆపరేషన్స్ అండ్ పర్చేస్ డైరెక్టర్ శ్రీ నర్సింహులులను సచివాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) శుక్రవారం కలిసి పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇప్పటికే మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదనంగా కొత్త సబ్‌స్టేషన్లను మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గానికి 500 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ స్విచ్‌లు, విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాలు (పోల్స్) తదితర సామగ్రిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన టీజీఎస్ పిడీసీల్ అధికారులు త్వరలోనే దేవరకద్ర నియోజకవర్గానికి ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్‌తో పాటు అవసరమైన విద్యుత్ ఉపకరణాలను



అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజహారుద్దీన్‌ను కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరినట్లు వెల్లడించారు.

## మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన



ఇప్పటూర్ గ్రామంలో ప్రజలకు సూచనలు చేసిన ఎస్ఐ నరేందర్...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 17 (వార్త వేదిక సూర్య ):
మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నవాబుపేట పోలీసులు శుక్రవారం మండలంలోని ఇప్పటూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట ఎస్ఐ వి. నరేందర్, పోలీసు సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా 1908 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామస్థులు మరియు నవాబుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో సే నో టూ డ్రగ్స్ -- సే ఎస్ టూ లైఫ్ అనే నినాదంతో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ప్రతిజ్ఞ చేశారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులు జూలై 31 లోపు ఈ-కేవైసీ తప్పనిసరి..

### వేలిముద్రలు బయోమెట్రిక్ ఉచితంగా ఈ-కేవైసీ చేసుకోవచ్చు

నాగర్ కర్నూల్ జులై 17 (వార్తా వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) లబ్ధిదారులందరూ తమ ఈ-కేవైసీ (వఖ్జ) ప్రక్రియను వంద శాతం పూర్తి చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లైస్) ఒక ప్రకటనలో ఆదేశించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం రాష్ట్ర ఆహార భద్రతా చట్టం ఎస్ ప్ఎస్ఏ కింద లబ్ధి పొందుతున్న వినియోగదారులందరూ ఈ నెల 31 (31.07.2026) లోపు తమ ఈ-కేవైసీని తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

సివిల్ సప్లైస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం.. రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకు, నకిలీ కార్డులను పూర్తిగా ఏరివేసేందుకు, అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీలు సక్రమంగా అందేలా చూసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా చేపట్టాయని ఆయన వివరించారు. ఇప్పటివరకు పలుమార్లు గడువు ఇచ్చినప్పటికీ, జిల్లాలో ఇంకా కొంతమంది లబ్ధిదారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకోలేదని అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మిగిలిపోయిన లబ్ధిదారుల కోసం ప్రత్యేక సూచనలు జారీ చేశారు.

జిల్లా లబ్ధిదారులకు ముఖ్యమైన సూచనలు:


ఆఖరి గడువు: జిల్లాలో ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని మిగిలిపోయిన లబ్ధిదారులందరూ తప్పనిసరిగా 31 జూలై 2026 లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి.

ఎక్కడ చేసుకోవాలి?: లబ్ధిదారులు తమ పరిధిలోని సమీప రేషన్ దుకాణానికి వెళ్లి వేలిముద్రలు బయోమెట్రిక్ వేసి ఉచితంగా ఈ-కేవైసీ చేసుకోవచ్చు. దీనికోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.సమయాన్ని సద్వినియోగం చేసుకోండి: ప్రస్తుత జూలై నెల రేషన్ పంపిణీ 18.07.2026 నాటికి పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. కాబట్టి, తదుపరి నెల రేషన్ పంపిణీ ప్రారంభమయ్యే లోపు లభించే ఖాళీ సమయాన్ని వాడుకుని మిగిలిన లబ్ధిదారులందరూ ఈ ప్రక్రియను త్వరగా ముగించుకోవాలి.

ముఖ్య హెచ్చరిక:

నిర్ణీత గడువు లోపు (31.07.2026) ఈ-కేవైసీ పూర్తి చేయని పక్షంలో, సదరు లబ్ధిదారుల రేషన్ సబ్సిడీని పూర్తిగా నిలిపివేయడం జరుగుతుంది. అంతేకాకుండా, వారి ఆహార ధాన్యాల కోటాను కూడా తగ్గించడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు.

జూలై 31 నాటికి వంద శాతం ఈ-కేవైసీ లక్ష్యాన్ని విజయవంతం చేయడం కోసం జిల్లాలోని రేషన్ డీలర్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఏపీఓఎస్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న జాబితా ఆధారంగా లబ్ధిదారులను గుర్తించి, వారిని అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసి జిల్లాను వంద శాతం ఈ-కేవైసీ సాధించిన జిల్లాగా నిలపాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు మరియు డీలర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు.



మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్



## జడ్చర్లలో నేడు శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం..

### రథయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 17(వార్త వేదిక సూర్య ):
ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో తొలిసారిగా నిర్వహించనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం సందర్భంగా రథయాత్ర కరపత్రాన్ని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే శ్రీ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయడానికి జడ్చర్ల పట్టణ ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుందని తెలిపారు.

రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## గిరిజన విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం

### విద్య, వసతి, భద్రతపై రాజీ లేదు,

### ఏకలవ్య గురుకుల పాఠశాలలో కలెక్టర్ సమగ్ర తనిఖీ.

నాగర్ కర్నూల్ జులై 17 ( వార్తా వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లాలో గుండాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ,

శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని వెల్దండ మండలం గుండాల గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులను పరిశీలించారు.

మొదట భోజనశాల, డైనింగ్ హాల్‌ను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. వంటశాలలో ఆహార పదార్థాల నిల్వ, తాగునీటి వినియోగం, వంట ప్రక్రియలను తనిఖీ చేసి నాణ్యమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం విద్యార్థుల డార్మిటరీలను పరిశీలించిన ఆయన పడకల ఏర్పాటు, గదుల పరిశుభ్రత, విద్యుత్ సౌకర్యాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి వసతి వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

తరగతి గదులను సందర్శించి బోధన తీరును పరిశీలించిన కలెక్టర్, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, డిజిటల్ లెర్నింగ్ వినియోగం, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఏ గ్రామాలు, ఏ మండలాల నుంచి వచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది విద్యార్థులు అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గిరిజన గ్రామాలకు చెందినవారని తెలిపారు.

విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని అంచనా వేసిన కలెక్టర్, సీబీఎస్ఈ సిలబస్‌కు అనుగుణంగా బోధన సమర్థవంతంగా కొనసాగాలని సూచించారు. భావనాత్మక అవగాహన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పోటీ పరీక్షలకు అవసరమైన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన పాఠశాల సమీపంలోని గుట్ట ప్రాంతాన్ని తొలగించి ప్రాంగణంలోనే బోరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన బోరు తవ్వకాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, క్రీడా సామగ్రి, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ వినియోగం వంటి అంశాలపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు అత్యున్నత స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏకలవ్య గురుకుల పాఠశాలలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ వసతి, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం, ఆధునిక మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు పెంపొందించుకునేలా గురుకులాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.

చిన్నచిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని, ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాల విషయంలో ఎలాంటి లోపాలు ఉండరాదని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్ రెడ్డి,వెల్దండ తహశీల్దార్ కార్తిక్ కుమార్, యంఈఓ చంద్రుడు నాయక్, పాఠశాల ప్రిన్సిపల్,వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో
# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట జులై 17 (వార్త వేదిక సూర్య) :** మండలంలోని లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి నడుస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్నింగ్ వాక్ అనంతరం తాండ వాసుల తో కలసి సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో సామూహికంగా అల్పాహారం చేశారు. ముందుగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూ నిర్వాసితులుగా మారిన లప్ప నాయక్ తండా వాసులకు దాతర్‌పల్లి సమీపంలో కేటాయించిన పునరావాస స్థలాన్ని ప్రభుత్వ విప్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తండా ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ నిర్వాసితులకు అన్ని సౌకర్యాలతో కూడిన నివాస ప్రాంతాన్ని



ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఈ నెలలోనే ప్లాట్లను తండా వాసులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వారిని నీళ్లలో ముంచగ ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ అవసరమైన అన్ని పనులను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాళ్ల జనగాం, లప్ప నాయక్ తండా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం



సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా లప్ప నాయక్ తండా వాసులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఘన స్వాగతం పలికి, గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**- బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**

**చౌటుప్పల్ జులై 17 (వార్తా వేదిక సూర్య)** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం చౌటుప్పల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి, అక్కడ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రి నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్నా నత్తనడకన సాగుతుండటంతో ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. చౌటుప్పల్ ఆరు మండలాలకు కేంద్రంగా ఉండటంతో పాటు జాతీయ రహదారిపై ఉన్న ప్రాంతం కావడంతో ప్రతి రోజు అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర వైద్య సేవలు అందించడానికి 100 పడకల ఆసుపత్రి ఎంతో అవసరమని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రమాద బాధితులు, పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందేందుకు హైదరాబాదుకు, ప్రైవేటు ఆసుపత్రులకుపోవాల్లి లక్షల రూపాయలు పెట్టిన ప్రాణాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి నిర్మాణ పనులను వేగవంతం చేసి, అవసరమైన వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బందిని నియమించి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి



కాకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చర ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ నాయకులు, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ఎండి ఖయ్యూం, దండా అరుణ్ కుమార్,, గోపగోని లక్ష్మణ్ గౌడ్, ఆకుల ధర్మయ్య, ఉప్పాగుల రమేష్, ఉప్పావుల శ్రీనివాస్, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రమేష్, ఎండి కాసిం, వెల్తురు జంగయ్య, పాల్గొనడం జరిగింది.




## స్వామివారి సన్నిధిలో
## బిఆర్ఎస్ మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**యాదగిరిగుట్ట జులై 17 (వార్త వేదిక సూర్య) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం తెలంగాణ బిఆర్ఎస్ మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ



మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఏఈఓ జూశెట్టి కృష్ణ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, వెంకన్నచార్యులు, పవన్ కుమార్ శర్మ తదితరులు ఉన్నారు.

## రిపోర్టర్ నరేష్ కుమారుడు జన్మదిన వేడుకల్లో
## పాల్గొన్న టీజేఏ అధ్యక్షుడు శానూర్ బాబా

**మోటకొండూర్ టౌన్, జులై 17(వార్త వేధిక సూర్య ):-** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నవ తెలంగాణ రిపోర్టర్ పుల్లే నరేష్ యాదవ్ కుమారుడు జస్వంత్ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలకు తెలంగాణ



జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుర్పంగ శ్రీనివాస్, చందు, విక్రం, రమేష్, స్వామి, నాగరాజు, పరశురాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్ డిమాండ్.**




**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రతి నెల 1తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరులో సివిల్ సప్లై యాదాద్రి భువనగిరి జిల్లా హమాలీ కార్మికుల 3వ మహాసభ కెఆర్ భవన్ లో నిర్వహించారు. అంతకముందు పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కేఆర్ భవన్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ మహాసభకు ఏఐటియుసి జిల్లా నాయకులు పల్లె శ్రీనివాస్ జంగ నర్సయ్య లు అధ్యక్షత వహించారు. . కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఏఐటీయూసీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడె చంద్రయ్య, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్,సహాయ కార్యదర్శి కూరేళ్ల మత్స్య గిరి, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ఏఐటియుసి మండల, జిల్లా నాయకులు పురుగుల రవి, పాపగల్ల శంకరయ్య, గౌరవంతల శ్రీనివాస్ పిన్నం జగన్ ముదిగొండ బసవయ్య, గొరిగే శంకరయ్య, స్వామి, చొప్పరి సత్తయ్య ,పురుగుల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోనాల అలంకరణలో పెద్దమ్మ తల్లి

**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య)** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆషాడం మాసం పురస్కరించుకొని శుక్రవారం మహాలక్ష్మిబి మహాకాళిబి మహా సరస్వతిబి స్వరూపమైన పెద్దమ్మతల్లికి పంచామృత అభిషేకం అలంకరణలతో అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారికి ఆషాడం బోనం సమర్పించారు. అనంతరం



భక్తులకు అన్నదాత మేడి అలివేలు సహకారంతో అన్నదానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్**

**వలిగొండ: జులై 17 (వార్తా వేదిక సూర్య)** వలిగొండ మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి సమావేశం చొప్పరి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర ఉన్నందున వారు దీనిపై తక్షణమే చొరవ చూపి నిధులు విడుదల చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణలో భాగంగా కులగనన కూడా చేయాలని డిమాండ్ చేశారు. దీనితో భారతదేశవ్యాప్తంగా ఏ కులం వారు ఎంత జనాభా ఉన్నారో తెలుస్తుందని జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి బీసీలను అభివృద్ధి పరచడంలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని



అన్నారు. మేమెంతో మాకంత వాటా కావాలని ఆయన సమావేశంలో అన్నారు. సమావేశం అనంతరం కన్వినింగ్ కమిటీని ఎన్నిక చేసినారు. కన్వీనర్ గా ఓర్సు స్వామి, కో కన్వీనర్లుగా చొప్పరి వెంకటేశం, భీమ గాని శ్రీను తదితరులను ఎన్నిక చేయడం జరిగినది. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కన్నబోయిన రాములు, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగె సుదర్శన్, కొయ్యగుర రాంమల్లు , కన్నెబోయిన పృథ్వి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న
# జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్

**యాదగిరిగుట్ట జులై 17(వార్త వేదిక సూర్య) :** బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సుమారు 3 ఏళ్లు అవుతున్న కూడా ప్రజల బాధలను పట్టించుకోకుండా ఇచ్చిన హామీలను మర్చిపోయి వర్గాల కుమ్ములాట లాగా కాంగ్రెస్ పార్టీ తయారయింది. ప్రతిపక్ష పాత్ర కూడా కాంగ్రెస్ పార్టీ పోషిస్తుంది. రాష్ట్రంలో ఇంత దరిద్రమైన పాలన ప్రజలు ఎప్పుడూ చూడలేదు. రైతులు హరిగోస పడుతున్న కూడా వారిని పట్టించుకోకుండా ఉన్నటువంటి దౌర్భాగ్యమైన సీఎం మన రేవంత్ రెడ్డి మాత్రమే, రైతులకు ప్రోత్సాహాలు ఇచ్చేది పక్కనపెట్టి వాళ్లు మానసికంగా కూడా ఇబ్బంది పెడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తా ఉంది. అటు యాదగిరిగుట్ట దేవస్థానంకు సంబంధించినటువంటి ట్రస్ట్ బోర్డ్ లో కూడా స్థానికులకు తీవ్ర అన్యాయం జరిగింది. అది ట్రస్ట్ బోర్డ్ లాగా లేదు ఇండస్ట్రియల్ బోర్డు లాగా ఉందని ఎద్దేవా చేశారు. మరి ఇప్పుడు ఉన్నటువంటి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మరియు బోర్డు సభ్యులు ఇక్కడ ఉంటారా...?? చుట్టం చూపు గా వచ్చి పోయే బోర్డు మాకు ఎందుకు అని అన్నారు. నిత్యం ఇక్కడ నుండి భక్తులను పర్యవేక్షించే వారిని కాకుండా కేవలం ఒక ఇండస్ట్రియల్ ఓనర్ ని తీసుకొచ్చి చైర్మన్ చేయడం విడ్డూరంగా ఉంది. రేవంత్ రెడ్డి కి దేవస్థానంని అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి ఉంటే పాత బిల్లులను చెల్లించి భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే పట్టణంలో బిజెపి ఊహకి అందనంత విధంగా చాపకింద నీరులా విస్తరిస్తుంది. అధికార పార్టీకి ధీటుగా భారతీయ జనతా పార్టీ ఇక్కడ పనిచేస్తుంది. రాబోయే



కాలంలో మరింత కసిగా పని చేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి , జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యాంసుందర్, అశోక్, మల్లేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, పలుగుల సురేష్ , పట్టణ ఉపాధ్యక్షులు ఆలేటి కర్ణ , మిర్యాల కృష్ణ , జగిని నవీన్, చిత్తర్ల కృష్ణ , సీనియర్ నాయకులు లేంకలపల్లి శ్రీనివాస్ , బోడ సురేష్ , ఆరుట్ల స్వాతి , మంజుల , పట్టణ కార్యదర్శి ఆవుల సత్యం , దొమ్మట ప్రభాకర్, బోడ బుచ్చిబాబు , సుధగాని శివ , వాల్మీకి అజయ్ , మెరుగు వెంకటేష్ , వినోద్ , నరేష్ , రమేష్ , శ్రీకర్ , దేవేందర్, వంశీ , శ్రీశైలం , నవీన్ , ప్రవీణ్ , శ్రీకాంత్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళను అవమాన పర్చడం సరికాదు

**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య):** బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ మహిళ నాయకురాలు, యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు ఈశ్వరమ్మ యాదవ్ పట్ల అనుచిత వాఖ్యలు చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తున్న శివ చరణ్ రెడ్డి ని తక్షణమే ఆ పదవి నుంచి తప్పించాలని శ్రీ కృష్ణ యాదవ సేవా సమితి జిల్లా కమిటీ సభ్యులు గుదే మధుసూదన్ యాదవ్ కోరారు. రాజకీయాలలో విభేదాలు సహజం కానీ వ్యక్తిత్వం కించపరచడం, మహిళల ఆత్మ గౌరవం దెబ్బతీయడం బీసీ సమాజాన్ని అవమానపరిచేలా ఉందని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఖండించారు.

## అన్నెపువాడలో ప్రజలకు నీటి ఎద్దడి



**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నెపువాడలో నెల రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఆ కాలనీలో ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. నీటి సరఫరా కోసం ఉపయోగించే మోటారును మరమ్మతుల నిమిత్తం తీసుకెళ్లి 15 రోజులు గడిచినా తిరిగి ఏర్పాటు చేయకపోవడంతో సమస్య మరింత తీవ్రంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మోటారును ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని మహిళలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. నీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. బోరు మోటారు కాలిపోయిందని మరమ్మతు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య వివరణ ఇచ్చారు. ప్రత్యామ్నాయంగా మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతుందని నీటి ఇబ్బందులు లేవని తమ వివరణలో తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 59 || శనివారం జులై 18, 2026 ||




## వర్షాభావ పరిస్థితుల్లో కూరగాయల సాగుపై

# రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి



**భువనగిరి టౌన్ జూలై 17, వార్త వేదిక సూర్య** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ కార్యాలయం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం--2026లో ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయిన నేపథ్యంలో వ్యవసాయ సాగులో ప్రయోజనకర పద్ధతులను, పంట మార్పిడి విధానాలను రైతులకు వివరించి లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాల్లో సాగవుతున్న పంటల పై మండలాల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.జిల్లాలో 50 శాతం వరకు వేరే పంటలు సాగు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో మూసి పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉండి అక్కడ వరి పంట కాకుండా వేరే పంటలు వేసే విధముగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.హైద్రాబాద్ కి సరిహద్దు లో ఉన్న మండలాలు మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయి కాబట్టి కూరగాయలు, ఆకుకూరలు. పండ్లు.తదితర పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు 5 వేల ఎకరాలకు టార్గెట్ పెట్టాలని సంబంధిత అధికారులు సూచించారు. ఏ ఈ ఓ లు అందరు రైతు వేదికలల్లో రైతులకు ఎల్ నినో ఎఫెక్ట్ పై అవగాహన కలిపించాలి, డ్రిప్ ఇరిగేషన్ పంటలు వేసేలా చూడాలి. వానాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అవి రైతులకు అందజేయాలన్నారు. రైతులకు జిల్లాల వారీగా విత్తనాల నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరి వేయకుండా కూరగాయలు.పండ్ల పంటలు.రెడ్ గ్రామ్. ఆయిల్ ఫామ్స్ తదితర పంటలను రైతులు సాగు చేసుకునేలా మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన లాభాదాయకం పంటలు సాగు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.మార్చి నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాల పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని,అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి,కొద్ది రోజుల్లోనే కోతకు వచ్చే స్వల్పకాలిక కూరగాయల పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు..రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేసి రైతులు విత్తనాలు సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయం పొందే విధంగా కూరగాయల సాగును చేపట్టాలని కోరారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితుల్లో టమాటా, కాయ,మిరప,బెండ,మునగ.చిక్కుడు. గోరుచిక్కుడు.పాలకూర. శాస్త్రీయ సూచనల మేరకు వినియోగించడం ద్వారా పంటల దిగుబడి, నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు.వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని,నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ శాస్త్రీయ సలహాలను పాటిస్తే వర్షాభావ పరిస్థితుల్లో కూడా మెరుగైన దిగుబడులు సాధించి ఆర్థికంగా లాభపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమీక్షలో డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, కృతిక, జడ్పీ సీఈవో శోభారాణి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి , సంబంధిత శాఖల అధికారులు,మండల స్పెషల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట జులై 17 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఆయన, గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ కుర్చీలో స్వయంగా కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టాలంటే సిసి కెమెరాలు తప్పనిసరి

**పాతగుట్ట వ్యాపారులకు పోలీసుల సూచనలు...**




**యాదగిరిగుట్ట జులై 17 (వార్త వేదిక సూర్య)** :యాదగిరిగుట్ట పాతగుట్ట ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటుకై స్థానిక వ్యాపారులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు కేవలం నేరాలను రికార్డు చేయడానికే కాకుండా, నేరాలను ముందుగానే నిరోధించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు వివరించారు.సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తించడం, నేరాలకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు సేకరించడం, ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాలు, ప్రజా ప్రదేశాల భద్రతను మెరుగుపరచడం, అలాగే పోలీసుల దర్యాప్తుకు అవసరమైన కీలక సమాచారం లభిస్తుందని తెలిపారు.వ్యాపారులు తమ దుకాణాల ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు వంటి కీలక ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తరచూ తనిఖీ చేయడంతో పాటు, డిఫాల్ట్ పాస్‌వర్డ్‌లను మార్చి బలమైన పాస్‌వర్డ్‌లు, అవసరమైతే రెండు-దశల ధృవీకరణ (2ఎఫ్ ఎ) ఉపయోగించాలని, కెమెరా సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తే సైబర్ దాడుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, సీఐ భాస్కర్, రూరల్ సీఐ శంకర్, ఎస్ఐలు యాదయ్య, సైదులు, ఖాజా మొయినుద్దీన్, ఇంద్రారెడ్డి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన చేనేత పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు చేనేత సహకార సంఘానికి జరిగిన ఎన్నికల్లో గెలిచిన వంగరి రాములు కార్యవర్గానికి శుక్రవారం స్థానిక చేనేత సహకార సంఘం భవనంలో హ్యాండ్లూమ్ జిల్లా డైరెక్టర్ శ్రీనివాసరావు సమక్షంలో అధ్యక్షులు వంగరి రాములు, కార్యవర్గం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తమ ప్యానెల్ కు సహకరించిన చేనేత కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మహేశ్వరం మధుసూదన్,ఉపాధ్యక్షురాలు మంచె పద్మ, డైరెక్టర్లు ఏలూరి మత్స్యగిరి, పోచం కన్నయ్య, పెండెం రాజారం, జోగు మచ్చేందర్, జల్ది రవీందర్, ఎలగందుల సుజాత,చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జల్ది రాములు, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గంగుల రాములు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు ప్రసాద్,స్ఫూర్తి చైర్మన్ మంచె గోవర్ధన్,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు,నల్ల యాదగిరి,పట్టణ కార్యదర్శి జిల్లా రవీందర్,జల్ది సోమయ్య,రేగోటి యాదగిరి, చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, స్థానిక చేనేత కార్మిక సంఘం నాయకులు దోర్న గోపయ్య,రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించాలి

**' క్యాచ్ ది రైన్ ' అవగాహనలో**

**మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య**




**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య);** భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత (సోక్‌పిట్) నిర్మించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. 'క్యాచ్ ది రైన్' నినాదంతో శుక్రవారం మోత్కూరు మున్సిపాలిటీ 6వ వార్డులో ఇంటింటికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతలు నిర్మించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందుబాటులో ఉండేలా సంరక్షించవచ్చని తెలిపారు. నీటి వృథాను అరికట్టడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. ప్రజలు నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులను కూడా ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, వార్డు అధికారి శ్రావణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి అవగాహన




**భువనగిరి టౌన్ జూలై 17 వార్త వేదిక సూర్య :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు, గారి అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 11న నిర్వహించడం జరుగుతోంది. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ యూ ఎన్ డి పి సూచన మేరకు 1989లో ప్రారంభించబడిన ఈ దినోత్సవం ద్వారా జనాభా పెరుగుదల, కుటుంబ నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, యువత సాధికారత మరియు పునరుత్పత్తి ఆరోగ్య హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా జూలై 11 నుండి 18 జూలై 2026 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సంవత్సరపు థీమ్"పిల్లలకు సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా మరియు నైపుణ్యంతో ఉంటాయి." వెన్ చిల్డ్రన్ హేవ్ ప్రిపేర్ స్పేసింగ్ ఫ్యామిలీస్ బికమ్ హెల్త్ అండ్ స్కిల్డ్ ఈ థీమ్‌కు అనుగుణంగా పిల్లల మధ్య సరైన అంతరం పాటించడం వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబం ఆరోగ్యవంతంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుందని వివరించారు. కుటుంబ నియంత్రణలో భాగంగా సి యూ ఆర్ ఇ చాయిస్ . యాక్సెస్. రెస్పెక్ట్ న ఈక్విటీ విధానాన్ని అనుసరిస్తూ ప్రతి దంపతికి వారి అవసరాలకు అనుగుణంగా కుటుంబ నియంత్రణ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య సంస్థల ద్వారా కండోములు, గర్భనిరోధక మాత్రలు ఐ యూ సి డి లు పి పి ఐ యూ సి డి లు, ఇంజెక్టబుల్స్.చాయ మాత్రలు, పురుష మరియు మహిళా శాశ్వత కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు తదితర సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన కుటుంబాల నిర్మాణానికి పిల్లల మధ్య సరైన అంతరం అత్యంత అవసరమని తెలిపారు. సరైన వ్యవధిలో గర్భధారణ జరిగితే తల్లి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని పేర్కొన్నారు.యువతలో కుటుంబ జీవనం. పునరుత్పత్తి ఆరోగ్యం బాధ్యతాయు తమైన తల్లిదండ్రుల పాత్రపై అవగాహన పెంపొందించాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు. మాట్లాడుతూ గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మహిళా సంఘాలు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామం, ప్రతి వార్డులో కుటుంబ నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, పోషకాహారం మరియు బాల్య వివాహాల నివారణపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఒకే బిడ్డతో స్వచ్ఛందంగా శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిని స్వీకరించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ఇటువంటి దంపతులు ప్రేరణగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో డా. వీణ, డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డా. వంశీ కృష్ణ, డెమో పద్మ.జిల్లా మరియు మండల వైద్యాధికారులు, సూపర్వైజర్లు ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

**పనకబండలో 8 సీసీ కెమెరాల ప్రారంభం**



**మోత్కూరు, జూలై 17 ( వార్త వేదిక సూర్య):** నేరాల నియంత్రణలకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతుంటాయని మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామ భద్రతను మరింత పటిష్ఠం చేయాలనే ఉద్దేశంతో మండలంలోని పనకబండ గ్రామంలో ఏర్పాటుచేసిన 8 సీసీ కెమెరాలను మోత్కూరు పోలీసు ఇన్స్పెక్టర్ సి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు.ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక శాలిమార్ హేచరీస్ (శాలిమార్ ఫౌండేషన్)ను లేఖ ద్వారా సీసీ కెమెరాల కోసం అభ్యర్థించారు. స్పందించిన సంస్థ గ్రామానికి 8 సీసీ కెమెరాలను అందించి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ నేరాల నియంత్రణ, దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, మండలంలో అన్ని గ్రామాలలో ఇలాంటి భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామ భద్రత కోసం చొరవ తీసుకున్న సర్పంచ్ లోతుకుంట రేణుకను సి.ఐ. శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ కే సతీష్, సర్పంచ్ లోతుకుంట రేణుక, ఉపసర్పంచ్ రాధారపు.మల్లేశం, వార్డు సభ్యుడు బోటిక ధనంజయ్, గ్రామ కార్యదర్శి అలివేలు, గ్రామస్తులు బత్తిని మహేష్, నల్లపోగుల వెంకన్న, వడ్డేపల్లి పరశురాములు, పొన్నెబోయిన నర్సయ్య,, కారుపోతుల చంద్రయ్య బత్తిని మల్లేష్, ఓర్సు నర్సింహ్మా పైళ్ల మత్స్యగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది యాదగిరి,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**